https://epaper.manasamajam.com Contact No. 9989788438, 9505285656

# మన సమాజం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

Truth towards the Society

చైర్మెన్ : పార్వతి సురేష్ కుమార్ ఎడిటర్ : పార్వతి రాజేష్ కుమార్

సంపుటి : 01 సంచిక : 310 మంగళవారం 27-1-2026 పేజీలు : 4

రిపోర్టర్స్ కావలెను

మన సమాజం

Truth towards the Society

మన సమాజం తెలుగు డిజిటల్ దినపత్రికలో

నిఖార్సైన జర్నలిస్టుగా నిలబడాలనుకుంటున్నారా?

అన్ని తరహా వార్తలు, కథనాలు ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలని కోరుకుంటున్నారా?

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాలల్లో పనిచేసేందుకు విలేఖరులు కావలెను...

మీ కలాలకు పదును పెట్టండి.

సంప్రదించవలసిన నెంబర్లు

9989788438, 9505485656.

## కాంగ్రెస్ మోసాలకు మున్సిపల్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి: కేటీఆర్



**చేవెళ్ల, జనవరి 26**

చేవెళ్ల నియోజకవర్గం మాజీ ఎంపీపీ విజయ్ భాస్కర్ రెడ్డి తన అనుచరులతో కలిసి భారత రాష్ట్ర సమితిలో చేరారు. తెలంగాణ భవన్?లో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కండువా కప్పి వారికి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆనంద్ మేతుకుపల్లి, పీ.ఎన్.రెడ్డి పాల్గొన్నారు. మాట్లాడిన కేటీఆర్, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుంగలో తొక్కుతున్నారని తీవ్ర విమర్శలు చేశారు. అనేక అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను పక్కన పెట్టి పరిపాలనను విస్మరించిందన్నారు. అధికారంలోకి రాగానే మోసం చేస్తారని తాము ముందే చెప్పామని, రెండు సంవత్సరాల్లో ఏ ఒక్క వర్గాన్ని కూడా వదిలిపెట్టకుండా కాంగ్రెస్ మోసం చేసిందని ఆరోపించారు. వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు ఇలా అన్ని వర్గాల ప్రజలు ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ పాలనలో సంతోషంగా ఉన్న ప్రజలు, కాంగ్రెస్ పాలనలో నిరాశకు గురవుతున్నారని అన్నారు. అలాగే శాసనసభ స్పీకర్ వ్యవహారంపై విమర్శలు గుప్పిస్తూ, చేవెళ్ల యాదయ్య కాంగ్రెస్ కార్యక్రమాల్లో పాల్గొంటున్నా స్పీకర్ గుర్తించకపోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. కాలె యాదయ్య తనను గెలిపించిన పార్టీని వదిలి పదవులు, లాభాల కోసం కాంగ్రెస్?లో చేరారని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్‌కు దమ్ముంటే తమ పార్టీలో చేరిన యాదయ్యపై చర్యలు తీసుకుని ఎన్నికలకు వెళ్లాలని సవాల్ విసిరారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్?కు బుద్ధి చెప్పాలని, కేసీఆర్ తిరిగి అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి న్యాయం జరుగుతుందని పేర్కొంటూ, అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీని ఓడించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## తెలంగాణ జాగృతిలోకి పలువురు నాయకులు చేరిక

- కల్వకుంట్ల కవిత సమక్షంలో చేరిక
- చార్మినార్, జనగాం నియోజకవర్గాల నుంచి నాయకులు
- కండువా కప్పి ఆహ్వానం
- జాగృతి బలోపేతానికి ముందడుగు



**హైదరాబాద్, జనవరి 26**

చార్మినార్, జనగాం నియోజకవర్గాలకు చెందిన పలువురు నాయకులు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో తెలంగాణ జాగృతిలో చేరారు. ఈ కార్యక్రమం హైదరాబాద్‌లోని జాగృతి కార్యాలయంలో నిర్వహించగా, రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సందర్భంగా జాగృతిలో చేరిన నాయకులకు కల్వకుంట్ల కవిత కండువా కప్పి ఆహ్వానించారు. తెలంగాణ జాగృతి లక్ష్యాలు, ఉద్యమాత్మక ప్రస్థానం పట్ల ఆకర్షితులై తాము ఈ వేదికలో చేరుతున్నామని నాయకులు తెలిపారు. సామాజిక, సాంస్కృతిక ఉద్యమాలకు జాగృతి చేస్తున్న సేవలను వారు ప్రశంసించారు. తెలంగాణ ఆత్మగౌరవం, మహిళా సాధికారత, భాషా-సంస్కృతి పరిరక్షణ లక్ష్యాలతో జాగృతి ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా కవిత పేర్కొన్నారు. ప్రజా ఉద్యమాల్లో యువత, మహిళలు చురుగ్గా భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఈ చేరికలతో తెలంగాణ జాగృతి మరింత బలోపేతం అవుతుందని, రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించే దిశగా అడుగులు వేస్తామని నేతలు వెల్లడించారు. జాగృతి కార్యకలాపాలకు ప్రజల నుంచి మరింత మద్దతు లభిస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## రేపు గవర్నర్‌ను కలవనున్న బీఆర్ఎస్ బృందం

- కేటీఆర్ సారథ్యంలో గవర్నర్‌కు ఫిర్యాదు
- సింగరేణి కుంభకోణంపై సమగ్ర నివేదిక
- సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి పాత్రపై ఆరోపణలు

**హైదరాబాద్, జనవరి 26 :** సింగరేణి కుంభకోణంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేయడానికి బీఆర్ఎస్ పార్టీ రేపు కీలక అడుగు వేయనుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సారథ్యంలో పార్టీ నేతల బృందం గవర్నర్‌ను కలిసి సింగరేణి అంశంపై పూర్తి వివరాలు అందజేయనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. సింగరేణి వ్యవహారంలో భారీ అవకతవకలు జరిగాయని ఆరోపిస్తున్న బీఆర్ఎస్, ఈ కుంభకోణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమా ర్క, అలాగే మరికొందరు మంత్రుల పాత్ర ఉందని ఫిర్యాదులో ప్రస్తావించనున్నట్లు సమాచారం. ప్రభుత్వ పెద్దల ప్రమేయం లేకుండా ఈ స్థాయి లూటీ సాధ్యమే కాదని పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. సింగరేణి నిధుల దుర్వినియోగం, నిర్ణయాల్లో అక్రమాలు, ప్రభుత్వ పెద్దలకు లబ్ధి చేకూర్చేలా జరిగిన చర్యలపై సాక్షాధారాలతో కూడిన నివేదికను గవర్నర్‌కు సమర్పించనున్నట్లు బీఆర్ఎస్ స్పష్టం చేసింది.

## భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం.. నేడే

**శిఖరాగ్ర సదస్సులో అధికారిక ప్రకటన**

**డొనాల్డ్ ట్రంప్ విచ్చలవిడి ఆంక్షల నేపథ్యంలో ఒప్పందానికి విశేష ప్రాధాన్యం**

**రక్షణ రంగంలోనూ ఇరుపక్షాల భాగస్వామ్యం**

**అవగాహన ఒప్పందం కుదిరే అవకాశం**

**ప్రపంచ సుస్థిరతకు భారత్ కీలకం: ఉర్సులా**



**న్యూఢిల్లీ, జనవరి 26:** చరిత్రాత్మక 'భారత్-యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం'పై మంగళవారం అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఢిల్లీలో జరిగే భారత్-ఈయూ శిఖరాగ్ర సదస్సు ఇందుకు వేదిక కానుంది. గణతంత్ర దినోత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరైన యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్‌లెయెన్, యూరోపియన్? కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాల నేతృత్వంలోని ప్రతినిధుల బృందంతో ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని భారత బృందం ఈ సదస్సులో సమగ్రమైన చర్చలు నిర్వహించనుంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆంక్షలతో భారత్‌తోపాటు యూరప్ దేశాలు కూడా తీవ్రంగా ప్రభావితమవుతున్న నేపథ్యంలో.. భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని విశిష్టమైన ప్రాధాన్యం ఉంది. ఈ ఒప్పందంతో 200 కోట్ల జనాభాతో కూడిన అతిభారీ మార్కెట్ ఆవిర్భవిస్తుందని, ఇది ప్రపంచ జీడీపీలో దాదాపు 25 శాతానికి సమానమని ఇటీవల ఉర్సులా వ్యాఖ్యానించటం ఈ ఒప్పందానికి ఉన్న ప్రాముఖ్యతను తెలుపుతోంది. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో వాణిజ్యం, వాతావరణ మార్పులు, టెక్నాలజీ తదితర రంగాల్లో భారత్?-యూరప్ మధ్య భాగస్వామ్యం కొత్త పుంతలు తొక్కే అవకాశం ఉంది. 'భారత్ విజయవంతంగా ఉంటేనే ప్రపంచం మరింత స్థిరంగా, సుసంపన్నంగా, సుస్థిరంగా ఉంటుంది.

## కన్నులపండువగా 77వ గణతంత్ర దినోత్సవం..





ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో 77వ గణతంత్ర దినోత్సవంలో దేశభక్తి అంబరాన్నంటింది. రాష్ట్రపతి జాతీయ పతాకావిష్కరణతో ప్రారంభమైన వేడుకలు కన్నులపండువగా సాగాయి. కర్తవ్యపథ్‌పై సైనిక దళాల కవాతు ఆద్యంతం ఆకట్టుకుంది. అంతకుముందు, భారత ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ యుద్ధ స్మారకం వద్ద అమర సైనికులకు నివాళులు అర్పించారు. అనంతరం, వేదిక వద్ద ముఖ్య అతిథులు యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లాయెన్, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాకు రాష్ట్రపతి ముర్ము స్వాగతం పలికారు. రాష్ట్రపతి భవన్ నుంచి సంప్రదాయక బగ్గీలో ముఖ్య అతిథులతో కలిసి వచ్చిన రాష్ట్రపతి ముర్ము.. కర్తవ్యపథ్ వద్ద వేదికపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పరేడ్ ప్రారంభమైంది. త్రివిధ దళాల పరేడ్‌తో గణతంత్ర దినోత్సవ కవాతు ప్రారంభమైంది. ఈ పరేడ్‌కు లెఫ్టినెంట్ జనరల్ భవనీశ్ కుమార్ నేతృత్వం వహించారు. సైనిక దళాల కవాతుతోపాటు ప్రచండ్ హెలికాప్టర్‌ల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పోరులో ధరించే యూనిఫామ్‌తో అశ్వికదళం తొలిసారిగా పాల్గొనడం మరో ప్రత్యేకత. వందేమాతరం థీమ్‌తో సాగిన పరేడ్‌లో దేశ అభివృద్ధి, సాంస్కృతిక వైవిధ్యత, ఆపరేషన్ సిందూర్ గొప్పదనాన్ని చాటేలా పలు ఆయుధ వ్యవస్థలను ప్రదర్శించారు. ఇక ఐరోపాకు చెందిన నలుగురు సైనిక అధికారులు తమ జెండాలతో జిప్సీ వాహనాల్లో పరేడ్‌లో పాలు పంచుకోవడం అతిథులను ఆకట్టుకుంటుంది. ఈ వేడుకల్లో తొలిసారిగా బ్యాటిల్ ఎరే ఫార్మాట్‌లో భారత ఆర్మీ కవాతును నిర్వహించింది. 61 కావల్రీ దళం, నిఘా కోసం ఉద్దేశించిన రీకానిసెన్స్ వాహనం, ఆపరేషన్ సిందూర్ జెండాతో ధ్రువ హెలికాప్టర్ విన్యాసం దేశసైనిక పాటవాన్ని చాటాయి. ఈ వేడుక ప్రారంభానికి ముందు భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా రాష్ట్రపతి చేతుల మీదుగా అత్యున్నత శౌర్య పురస్కారం అశోక్ చక్రను అందుకున్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని సందర్శించిన తొలి భారతీయుడిగా శుభాన్షు శుక్లా అరుదైన గుర్తింపు సొంతం చేసుకున్న విషయం తెలిసిందే.

## మోదీ నాయకత్వంలోనే రైల్వే సమస్యలకు శాశ్వత పరిష్కారం

- పెండింగ్ రైల్వే ప్రాజెక్టులపై స్పష్టత - ఆర్‌యుబి, ఆర్‌ఓబిలకు కేంద్ర హామీ
- రెండేళ్లలో పనులు పూర్తి చేయిస్తాం - ప్రజాసేవే లక్ష్యం, ప్రచారం కాదు - ఎంపీ ఈటెల రాజేందర్



**మల్కాజిగిరి, జనవరి 26**

మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని ఈస్ట్ ఆనంద్ భాగ్ రాణి రుద్రమదేవి పార్క్ కమ్యూనిటీ హాల్?లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంపీ ఈటెల రాజేందర్ రైల్వే ప్రాజెక్టులపై కీలక వ్యాఖ్యలు చేశారు. పదుల సంవత్సరాలు గడిచినా రైల్వే ప్రాజెక్టులు ముందుకు సాగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తోందని తెలిపారు. గతంలో కేంద్రం--రాష్ట్రం కలిసి నిధులు సమకూర్చి రైల్వే ప్రాజెక్టులు చేపట్టేవని, రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులు ఇవ్వకపోవడంతో అనేక పనులు పెండింగ్?లోనే మిగిలిపోయాయని అన్నారు. మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వందశాతం నిధులు కేంద్రం నుంచే విడుదల చేసి రైల్వే ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేస్తోందని స్పష్టం చేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో అనేక రైల్వే లైన్లు, స్టేషన్లు ఉండటంతో గంటల తరబడి రైల్వే గేట్ల వద్ద ట్రాఫిక్ జామ్?లు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ అంశాన్ని తాను పార్లమెంట్లో లేవనెత్తగా కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ స్పందించి, ఎంత ఖర్చైనా సరే అన్ని ఆర్?యు?బి, ఆర్?ఓ?బిలను పూర్తి చేయాలని ఆదేశించారని చెప్పారు. రైళ్ల వేగం, ఫ్రీక్వెన్సీ పెరిగిన నేపథ్యంలో ప్రమాదాలు జరగకుండా చిన్నచిన్న ఆర్?యు?బిలు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించేందుకు, రైల్వే లైన్ల వెంబడి ఫెన్సింగ్ ఏర్పాటు చేయడానికి కేంద్రం సిద్ధంగా ఉందని తెలిపారు. వచ్చే రెండు సంవత్సరాల్లో ఈ ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేసి మల్కాజిగిరి ప్రజానీకానికి ఇబ్బందులు లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. ముప్పై, నలభై ఏళ్లుగా ఎవరు పట్టించుకోని సమస్యలను మోదీ అండతో పరిష్కరిస్తున్నామని చెప్పుకోవడం జబ్బలు చర్చుకోవడం కాదని, కేంద్రం చేసినా రాష్ట్రం చేసినా ప్రజలకు మేలు చేయడమే అసలైన లక్ష్యమని ఈటెల రాజేందర్ స్పష్టం చేశారు. ప్రజాసేవకు బదులుగా సోషల్ మీడియాలో ప్రచారం చేసుకోవడమే లక్ష్యంగా పనిచేస్తే ప్రజలు గమనిస్తారని హెచ్చరించారు.

## గంజాయి స్మగ్లర్ల దాడిలో గాయపడిన కానిస్టేబుల్ సౌమ్యకు మంత్రి పరామర్శ

- నిమ్స్‌లో చికిత్స పొందుతున్న సౌమ్య ఆరోగ్య పరిస్థితిపై సమీక్ష
- పూర్తిగా కోలుకునే వరకూ మెరుగైన వైద్య సేవలు
- నిందితులకు కఠిన శిక్ష తప్పదన్న హెచ్చరిక



**హైదరాబాద్, జనవరి 26**

నిజామాబాద్?లో గంజాయి స్మగ్లర్ల దాడిలో గాయపడి నిమ్స్?లో చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సోమవారం ఉదయం పరామర్శించారు. ఈ సందర్భంగా సౌమ్య ఆరోగ్య పరిస్థితిని నిమ్స్ డైరెక్టర్ బీరప్పతో పాటు చికిత్స అందిస్తున్న వైద్యులు మంత్రికి వివరించారు. సౌమ్యకు ఇలా జరగడం అత్యంత దురదృష్టకరమని మంత్రి పేర్కొన్నారు. సౌమ్య తల్లి చంద్రకళ, సోదరుడు శ్రావణ్?ను మంత్రి ఓదార్చుతూ ధైర్యంగా ఉండాలని సూచించారు. సౌమ్య పూర్తిగా కోలుకునే వరకూ మెరుగైన వైద్య సేవలు అందించే బాధ్యత ప్రభుత్వానిదేనని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం నిమ్స్?లో సుశిక్షితులైన సీనియర్ వైద్యుల బృందం అత్యాధునిక వసతులతో సౌమ్యకు చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. పరామర్శ అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో గంజా యి, ఇతర మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధనలో ఎక్సైజ్, పోలీస్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది నిబ ద్ధతతో కృషి చేస్తున్నారని చెప్పారు.

# బండి పరిస్థితి 'యూజ్ అండ్ త్రో' దశకు చేరిందా?!

## మంత్రి వివేక్ మదిలో ఏముందో ఎవరికి తెలిసేదీ లేదు

- పార్టీలోనేమో పదవి వచ్చే మార్గాలు కనిపించడం కరువు..
- ఇంతకీ సదానందం పరిస్థితి రెంటికి చెడ్డ రేవడి లాంటిదేనా..?
- బండి శ్రమను మంత్రివర్యులు గుర్తించారా లేదా.. అంతా సందేహాస్పదమే..!
- లేకుంటే పొమ్మన లేక పొగ పెట్టడానికా..? తేలిగ్గా వదిలించు కోవడానికా..??



**మంచిర్యాల జనవరి 26,(మన సమాజం):** రాజకీయాల్లో ఒడిదొడుకులు అనేవి సహజమే. చిన్న వయసులో కొండంత ఎదిగే వాళ్ళుంటారు. అమాంతం కింద పడిపోయే వాళ్ళుంటారు. కానీ ఇక్కడ కొత్త సమస్య తానే ఈ ప్రాంతానికి పేరు మోసిన లీడర్ అని భీంకారాలకు పోయే పార్టీలో అధికారిక పదవి లేకున్నా, రాష్ట్ర స్థాయి నాయకుడిగా రెండేళ్లుగా ప్రచారం చేసుకుంటూ వస్తున్న బండి వ్యవహారం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గత కొంతకాలంగా ఆయన రాజకీయ ప్రస్థానంపై ఉన్న అంచనాలు క్రమంగా ప్రశ్నార్థకంగా మారుతున్నాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అతగాడి(బండి) 'కాని' ఇక విరిగినట్లేననే గుసగుసలు అప్పుడే బయలుదేరాయి. రెండేళ్ల పొంటి వెంటేసుకు తిరిగిన మంత్రివర్యులు ఎందుకనో తోక జాడించేసరికి ఈ సందేహం కలుగుతోంది.

ఫ్లవర్ బొక్కేలు.. శాలువాలు కప్పి సత్కారాలు చేస్తూ రావడమే పనిగా పెట్టుకున్న ఆ నాయకుడు బండి సదానందం ఇప్పుడు రాజకీయంగా దిక్కుతోచని స్థితిలో పడడమే తరువాయిగా మారింది. మంత్రి--ఎంపీ అండ తనకు ఉన్నదన్న ధీమాతో, తానే అన్నీ నిర్ణయించగలడన్న భావనలో ముందుకెళ్లిన బండి సదానందం, చుట్టూ జరుగుతున్న రాజకీయ పరిణామాలను పట్టించుకోని స్థితికి చేరుకున్నాడన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తనకున్న బలం శాశ్వతమే అన్న అహంతో క్షేత్ర స్థాయిలో మారుతున్న సంకేతాలను గమనించకపోవడం చివరికి రాజకీయంగా స్వయంకృత తప్పిదంగా మారిందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

ఫ్లవర్ బొక్కేలు, శాలువాలతో ఇలా రాజకీయ పబ్బం గడపడం ఎంత కాలం..? స్వయంగా కాంగ్రెస్ వర్గాలు కూడా ఇదే ధర్మ సందేహంలో కొట్టుమిట్టాడుతున్నాయి. అసలు గడ్డం ఫ్యామిలీ బండి సదానందంను నిజంగానే అసలు సిసలు నాయకుడిగా గుర్తిస్తోందా..? మంత్రి వివేక్ వెంకటస్వామి.. ఇంతకీ బండిని పూర్తిగా నమ్ముతున్నారా..? ఒకవేళ నిజంగానే నమ్మాడనుకుందాం.. నమ్మితే ఎందుకని పార్టీ పదవి గానీ, కార్పొరేషన్ చైర్మన్ పదవి గానీ ఇవ్వడం లేదు..? ఇదే అనుమానం సర్వత్రా పట్టి పీడిస్తోంది. కేవలం 'యూజ్ అండ్ త్రో' ఫార్ములా అమలు చేయాలని గడ్డం ఫ్యామిలీ చూస్తున్నదా.? పొమ్మన లేక పొగ పెట్టినట్లు బండి సదానందం ను ఉన్నఫళంగా పార్టీ నుండి సాగనంపాలని మాట దాట వేస్తున్నారా.. ? బుర్రకు ఎక్కడం లేదు.

ఇకపోతే సదానందం ఆరాటం, సందడి కూడా కొంచెం ఎక్కువగానే కనబడుతుందని అంటుంటారు. మంత్రి పర్యటన ఉందని తెలియగానే ఎగరేసుకుంటూ పోవడమేమిటీ..? ఫ్లవర్ బొక్కేలు శాలువాలతో నానా యాగీ చేయడమేంటీ..? అనుకునే వాళ్ళు ఉన్నారంటే ఆశ్చర్యం వేయక తప్పదు. అదీగాక ఎంపీ వంశీకృష్ణ ప్రోటోకాల్ అంశంలో సదానందం తీవ్రంగా స్పందిస్తూ, ఆ విషయాన్ని కలెక్టర్ స్థాయికి తీసుకెళ్లి ప్రశ్నించడానికీ వెనకాడలేదు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడం అప్పట్లో విస్తృత చర్చకు దారి తీసింది. తన రాజకీయ ఇమేజ్ పరిరక్షణ కోసమేనని విమర్శలు వచ్చినప్పటికీ, ఆ స్థాయిలో కలెక్టర్?ను సైతం నిలదీయడం ఆయన వ్యవహారశైలిపై కొత్త ప్రశ్నలను లేవనెత్తింది.

బండి మాత్రం తనకు మంత్రి,ఎంపీ ఆశీసులు బలంగానే ఉన్నాయి ఏదో ఒక కార్పొరేషన్ పదవి వస్తుంది అని ఆరాట పడ్డాడు. మొన్నటికి మొన్న కార్పొరేషన్ చైర్మన్ పదవుల పందేరం సందర్భంగా తనకు ఏదో గొర్రెల,? మేకల పెంపకం సొసైటీ చైర్మన్ పదవి రాకపోతుందా..? అని చివరికి భంగపాటుకు గురయ్యాడు.

ఇంతకీ బండి సదానందం పరిస్థితి ఏమిటి..? ఆయనకు వస్తుందా.. రాదా ..?? పదవి రాదని తెలిసి ఆయన ఎందుకు లగాయిస్తున్నాడు. కార్యకర్తలను ఎందుకని వెంటేసుకు తిరుగుతున్నాడు..? అన్నీ సమాధానం దొరకని ప్రశ్నలే. రాని పదవి కోసం... ఊరించే చైర్మన్ పీఠం కోసం ఇలా ఎన్ని రోజులు ఎండమావి వెంట ప్రయాణం..? ఎన్నాళ్ళీ విసిగి వేసారే గమనం..? ఇప్పటికైనా తన బండి 'కాని' విరగక ముందే పార్టీలో తన స్థానమేంటో గుర్తెరిగి ఆత్మ విమర్శ చేసుకోవడం తప్ప బండి సదానందంకు మరో దారి లేదు. పలాయనం చిత్తగించడం తప్పా..!





## ఆదిత్య ఎన్స్మేవ్‌లో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ



**మంచిర్యాల,జనవరి 26,(మన సమాజం)**
పట్టణంలోని ఆదిత్య ఎన్స్మేవ్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదిత్య ఎన్స్మేవ్ అధ్యక్షులు మారిశెట్టి శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు సుంకరి అశోక్, గౌరవ అధ్యక్షులు కె. బాల్ రెడ్డి పాల్గొని దేశభక్తి భావనను పెంపొందించేలా సందేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎన్స్మేవ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాకు ఘనంగా వందనం చేశారు. జాతీయ పండుగను ఐక్యత, దేశభక్తి భావాలతో నిర్వహించుకోవాలని వారు పిలుపునిచ్చారు.

## మార్వాడి యువ మంచ్ చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్



**బెల్లంపల్లి, 26 జనవరి (మన సమాజం):**
మేడారం జాతరకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం బెల్లంపల్లి పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద మార్వాడి యువ మంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమాజ సేవలో మార్వాడి యువ మంచ్ కీలక పాత్ర పోషిస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో ముందుండి సేవలందించడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. మార్వాడి యువ మంచ్ అధ్యక్షుడు కృష్ణకాంత్ సోని మాట్లాడుతూ, బెల్లంపల్లి పట్టణంలో తమ సంఘం నిరంతరం ప్రజా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తోందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మనోజ్, ఆసిఫాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ కె.వి. రాజశేఖర్, ఏసీపీ రవికుమార్, మార్వాడి యువ మంచ్ సెక్రటరీ బాల ప్రసాద్ మారు, ఉపాధ్యక్షులు అరవింద్ అగర్వాల్, కోశాధికారి కమల్ లహోటి, జాయింట్ సెక్రటరీ విజయ్ లహోటి, చంద్రకాంత్ తోష్నివాల్, మార్వాడి యువ మంచ్ బెల్లంపల్లి శాఖ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండా ఆవిష్కరణ
- రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఆధ్వర్యంలో కార్యక్రమం
- పాల్గొన్న జాతీయ--రాష్ట్ర నాయకులు
- దేశభక్తి వాతావరణంలో వేడుకలు

**హైదరాబాద్, జనవరి 26**



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన వేడుకల్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు గర్వంగా జాతీయ జెండాను ఎగరవేశారు. జాతీయ గీతాలాపనతో కార్యక్రమం దేశభక్తి వాతావరణంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా. లక్ష్మణ్, బీజేపీ రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి సి. శేఖర్ పాల్గొన్నారు. వివిధ మోర్చాల అధ్యక్షులు, బీజేపీ సంస్థాగత నాయకులు, పదాధికారులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను ఈ సందర్భంగా నేతలు గుర్తుచేశారు. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలు, రాజ్యాంగ నిర్మాతల కృషి వల్లే భారతదేశం ప్రజాస్వామ్య పునాదులపై నిలిచిందని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ దేశ సేవలో ప్రతి ఒక్కరూ ముందుం డాలని పిలుపునిచ్చారు. దేశ సమగ్ర అభివృద్ధి, జాతీయ ఐక్యత కోసం బీజేపీ నిరంతరం కృషి చేస్తుందని నేతలు తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఉత్సాహంగా, స్ఫూర్తిదాయకంగా ముగిశాయి.

## డీజీపీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాక ఆవిష్కరణ - అధికారులు, సిబ్బంది పాల్గొనడం - దేశభక్తి వాతావరణంలో వేడుకలు



**హైదరాబాద్, జనవరి 26**
డీజీపీ కార్యాలయంలో 77వ గణ తంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ాాణ+ా డి.ఎస్. చౌహాన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. జాతీయ గీతాలాపనతో కార్యక్రమం దేశభక్తి వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో శాంతి భద్రతల విభాగం ఏఐజీ రమణ కుమార్, లీగల్ ఎస్పీ సతీష్, సీఎస్?ఓ యోగేశ్వరరావు పాల్గొన్నారు. పోలీస్ శాఖ ఉన్నతాధికారులు, కార్యాలయానికి చెందిన అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, రాజ్యాంగ నిర్మాతల కృషిని స్మరించుకున్నారు. రాజ్యాంగ విలువలను కాపాడుతూ ప్రజల సేవలో నిబద్ధతతో పని చేయాల్సిన బాధ్యత ప్రతి పోలీస్ సిబ్బందిపై ఉందని అధికారులు పేర్కొన్నారు.

# భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శం : మంత్రి పొంగులేటి

- జాతీయ జెండా ఆవిష్కరణ - త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం
- ప్రపంచానికి ఆదర్శమైన రాజ్యాంగం - గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు





**ఖమ్మం, జనవరి 26**
77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ గీతాలాపనతో వేడుకలు దేశభక్తి వాతావరణంలో సాగాయి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగానే భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న సమరయోధుల పోరాటాలు, బలిదానాలే నేటి స్వేచ్ఛాయుత భారతదేశానికి పునాదిగా నిలిచాయని తెలిపారు.దేశ మేధావుల మేధోకృషితో రూపొందిన భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ, ప్రజాస్వామ్య విలువలతో భారత్ ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా ఎదగడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు.రాజ్యాంగ నిర్మాతలను స్మరిస్తూ, దేశ ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు మంత్రి తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని, రాజ్యాంగ ఆత్మను కాపాడుకుంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## రాజస్థాన్ ఎడారి నుంచి కర్తవ్యపథ్ ఆకాశం వరకు

# గగనతలంపై భారత శక్తి ప్రదర్శన

- గణతంత్ర వేడుకల్లో వైమానిక దళం అద్భుత ఫ్లైపాస్ట్
- సింధూర్-వరుణ-విజయ్ ఫార్మేషన్లలో గగనతల ఆధిపత్యం
- ధైర్యం, సంకల్పం, శక్తికి ప్రతీకగా యుద్ధ విమానాలు
- దేశ భద్రతపై అచంచల నిబద్ధతకు సంకేతం






**న్యూఢిల్లీ, జనవరి 26**
ప్రతి గణతంత్ర దినోత్సవం దేశానికి గర్వకారణమే అయినప్పటికీ, ఈ ఏడాది వేడుకలు భారత వైమానిక శక్తిని ప్రపంచానికి మరింత బలంగా చాటిచెప్పాయి. రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ వైమానిక స్థావరం నుంచి కార్యకలాపాలు నిర్వహించిన రఫేల్, సుఖోయ్-30 యుద్ధ విమానాలు న్యూఢిల్లీలోని కర్తవ్యపథ్ ఆకాశంలో అద్భుత ఫ్లైపాస్ట్‌తో దేశ ప్రజలను ఉర్రూతలూగించాయి. సింధూర్, వరుణ, విజయ్ ఫార్మేషన్లలో గగనతలాన్ని చీల్చుకుంటూ సాగిన ఈ ఫ్లైపాస్ట్, వైమానిక దళం ఖచ్చితత్వం, పరిధి, గగనతల ఆధిపత్యాన్ని ప్రతిబింబించింది. ఈ ఫార్మేషన్లు ధైర్యం, సంకల్పం, యుద్ధ సిద్ధతకు ప్రతీకలుగా నిలిచి, దేశ భద్రతపై భారత సాయుధ దళాల అచంచల నిబద్ధతను స్పష్టంగా చూపించాయి. గణతంత్ర వేడుకల సందర్భంగా నిర్వహించిన ఈ వైమానిక ప్రదర్శన, ఆధునిక సాంకేతికతతో పాటు శిక్షణ, సమన్వయం ఎంత ఉన్నతంగా ఉందో వెల్లడించింది. దేశ రక్షణలో వైమానిక దళం పోషిస్తున్న కీలక పాత్రకు ఇది బలమైన సాక్ష్యంగా నిలిచింది. కర్తవ్యపథ్ ఆకాశంలో ఎగిరిన ప్రతి విమానం భారత సార్వభౌమత్వానికి కాపలాగా నిలుస్తున్న దృఢ సంకల్పాన్ని ప్రతిధ్వనించింది. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, "టచ్ ద స్కై విత్ గ్లోరీ" అన్న నినాదం భారత వైమానిక దళం ఆత్మవిశ్వాసానికి అద్దంపట్టిందని పేర్కొన్నారు. దేశ భద్రత, శాంతి, గౌరవాన్ని కాపాడేందుకు సాయుధ దళాలు చేస్తున్న సేవలు ప్రతి భారతీయుడికి గర్వకారణమని ఆయన అన్నారు.

# దుకాణాలపై దూసుకెళ్లిన కారు

## గిరిజన మహిళ మృతి, మరో మహిళకు తీవ్ర గాయాలు





**అల్లూరి జిల్లా, చింతపల్లి తొవ్వ ప్రతినిధి జనవరి 26 :**
జాతీయ రహదారిపై అతివేగంగా వచ్చిన కారు అదుపుతప్పి కూరగాయల దుకాణాలపై దూసు కెళ్లిన ఘటనలో గిరిజన మహిళ ఒకరు మృతి చెందగా, మరో మహిళ తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఈ ఘటన సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోని పెంటపాడు గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... చింతపల్లి నుంచి పెంటపాడు వైపు అతివేగంగా వస్తున్న ఒక షిఫ్ట్ వాహనంAP39+ఖ3378 రహదారి పక్కన కూరగాయల దుకాణాలు ఏర్పాటు చేసుకుని వ్యాపారం చేస్తున్న మహిళలపై అదుపుతప్పి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కొర్ర సుశీల (35) అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నట్లు కుటుంబీకులు తెలిపారు. అదే ప్రమాదంలో మరో గిరిజన మహిళ పాంగి సావిత్రి (50) తీవ్రంగా గాయపడగా, ఆమెను తక్షణమే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మృతురాలు సుశీలతో పాటు గాయపడిన సావిత్రి గత 6-7 సంవత్సరాలుగా రహదారి పక్కన కూరగాయల దుకాణాలు నిర్వహిస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని వారి బంధువులు తెలిపారు. జాతీయ రహదారిపై వాహనాలు అధిక వేగంతో ప్రయాణించడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, వెంటనే వేగ నియంత్రణ చర్యలు, హెచ్చరిక బోర్డులు, బ్రేకర్లు ఏర్పాటు చేయాలని స్థానికులు, ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కారు యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# కర్తవ్యపథ్‌లో తెలంగాణ కేడెట్ల క్రమశిక్షణ ప్రదర్శన

- ఎన్‌సీసీ కేడెట్లకు అరుదైన అవకాశం
- మెదక్ జిల్లాకు చెందిన పలువురు కేడెట్ల ఎంపిక
- రాష్ట్రపతి, ప్రధాని సమక్షంలో ప్రతిభ చాటింపు
- వ్యవసాయ కుటుంబం నుంచి ఆఫీసర్ స్థాయికి ఎదుగుదల



**న్యూఢిల్లీ, జనవరి 26**
గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలోని కర్తవ్యపథ్?లో అత్యంత వైభవంగా జరిగిన రిపబ్లిక్ డే పరేడ్‌లో తెలంగాణకు చెందిన ఎన్‌సీసీ కేడెట్లు తమ క్రమశిక్షణ, ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు సాధించారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన పలువురు కేడెట్లు ఈ పరేడ్‌లో పాల్గొని దేశ అత్యున్నత నాయకత్వం ముందు తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ పరేడ్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, త్రివిధ దళాధిపతులు, వివిధ దేశాల అతిథులు తిలకించారు. రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొనడం ప్రతి ఎన్‌సీసీ కేడెట్‌కు కలలాంటిదని, అలాంటి అరుదైన అవకాశాన్ని తెలంగాణ కేడెట్లు అందిపుచ్చుకున్నారని అధికారులు తెలిపారు.సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం ధర్మాజీపేటకు చెందిన కాస్తి నరేశ్ వ్యవసాయ కుటుంబానికి చెందినవారు. ఆయన సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ మూడో సంవత్సరం చదువుతున్నారు. ఎన్‌సీసీ కేర్‌టేకర్ కృష్ణయ్య పర్యవేక్షణలో రెండు సంవత్సరాలుగా శిక్షణ పొందుతూ, బెటాలియన్ స్థాయిలో 120 రోజుల పాటు కఠిన తర్ఫీదు పూర్తి చేశారు.నిత్యం కఠోర సాధన చేస్తూ 12 క్యాంపుల్లో పాల్గొన్న నరేశ్, 9వ తెలంగాణ బెటాలియన్‌లో కంపెనీ సీనియర్ అండర్ ఆఫీసర్ స్థాయికి ఎదిగారు. డిసెంబర్ 17 నుంచి డీజీఎన్‌సీసీలో గణతంత్ర పరేడ్ కోసం ప్రత్యేక సాధన చేస్తూ కర్తవ్య పథ్‌పై తన ప్రతిభను చాటారు. తెలంగాణ కేడెట్ల ఈ ప్రదర్శన రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది.

## పారా స్పెషల్ ఫోర్సెస్ ఆధునిక బహుళ రంగ ఆపరేషన్ల శక్తి ప్రదర్శన

- తేలికపాటి స్ట్రైక్ వాహనాల్లో అత్యాధునిక సాంకేతికత
- డ్రోన్, కౌంటర్ డ్రోన్ యుద్ధ సామర్థ్యం
- భారీ ఆయుధాలతో పెరిగిన ఫైర్ పవర్

**న్యూఢిల్లీ, జనవరి 26**
భారత సైన్యంలో అత్యంత కీలకమైన పారా స్పెషల్ ఫోర్సెస్ తమ బహుళ రంగ ఆపరేషన్ల సామర్థ్యాన్ని తాజాగా ప్రదర్శించాయి. తేలికపాటి స్ట్రైక్ వాహనాల్లో అమర్చిన ఆధునిక సాంకేతిక వ్యవస్థలతో నిఘా, దాడి, రక్షణ అంశాలను సమన్వయంగా నిర్వహించే శక్తిని ఈ ప్రదర్శన ద్వారా స్పష్టంగా చాటిచెప్పాయి. ఆధునిక యుద్ధ పరిస్థితులకు అనుగుణంగా సైన్యం ఎలా రూపాంతరం చెందుతోందో ఈ దృశ్యం ప్రతిబింబించింది. నిఘా, డ్రోన్ యుద్ధం, కౌంటర్ డ్రోన్ సామర్థ్యాలు ఈ వాహనాల్లో కీలకంగా ఉన్నాయి. శత్రు డ్రోన్లను గుర్తించి అడ్డుకునే వ్యవస్థలు, కౌంటర్ అన్‌మాన్డ్ ఏరియల్ సిస్టమ్స్ ద్వారా ప్రతిదాడి చేసే సాంకేతికతను పారా స్పెషల్ ఫోర్సెస్ వినియోగిస్తున్నాయి. డ్రోన్లను ప్రయోగించడం, గాల్లోనే తిరుగుతూ లక్ష్యాన్ని ఛేదించే లోయిటరింగ్ మునిషన్స్ వినియోగం ద్వారా యుద్ధ రంగంలో ఆధిక్యం సాధించే అవకాశాలు మరింత పెరిగాయి.ఫైర్ పవర్ పరంగా కూడా ఈ యూనిట్లు అత్యంత శక్తివంతంగా మారాయి. విస్తృత ప్రాంతంలో ప్రభావం చూపే ఆయుధాలతో వాహనాలను సన్నద్ధం చేశారు. యాంటీ ట్యాంక్ గైడెడ్ మిస్సైళ్లు, మీడియం మెషిన్ గన్లు, హెవీ మెషిన్ గన్లతో కూడిన ఈ లైట్ స్ట్రైక్ వాహనాలు యుద్ధభూమిలో వేగంగా కదిలే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ఈ ప్రదర్శన ద్వారా పారా స్పెషల్ ఫోర్సెస్ ఆధునిక యుద్ధంలో అవసరమైన సమగ్ర సామర్థ్యాన్ని మరోసారి నిరూపించాయి. భూభాగం, గగనం, సాంకేతికత అన్నింటినీ సమన్వయం చేస్తూ ఆపరేషన్లు నిర్వహించగల శక్తి భారత సైన్యానికి మరింత బలం చేకూర్చనుందని రక్షణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జగిత్యాల,జనవరి 26 :**
ప్రాథమిక పాఠశాల యస్ ఆర్ యస్ పి క్యాంప్ గడి కల్లూరు రోడ్ కోరుట్ల యందు 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. విద్యార్థులచే పట్టణ పూర విధులలో ప్రభాత భేరి ర్యాలీ నిర్వహించి, తరువాత జెండా ఆవిష్కరణ ప్రధానోపాధ్యాయులు చేశారు.

ముఖ్య అతిథిగా కోరుట్ల శాసన సభ్యులు కల్వకుంట్ల సంజయ్ వచ్చి విద్యార్థులతో సరదాగా ముచ్చటిస్తూ వారి మధ్య కింద నేలపైన కూర్చున్నారు. పిల్లలు వారితో కేరింతలు కొడుతూ ఆనందాలు పంచుకున్నారు. కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ్ రావు పాఠశాలకు వచ్చారు. ప్రధానోపాధ్యాయులు సునావత్ రాజు మా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 289 ఉంది. వారికి సరిపడా తరగతి గదులు లేవు అని వారి దృష్టికి తీసుకెళ్తే వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి రెండు తరగతి గదులు మంజూరు చేయిస్తాను అని హామీ ఇచ్చారు.

## మాతృభూమి యోధుడు రణబాలి



విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న తాజా పీరియాడిక్? చిత్రానికి 'రణబాలి' అనే శక్తివంతమైన టైటిల్‌ను ఖరారు చేశారు. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నది. రష్మిక మందన్న కథానాయిక. సెప్టెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. సోమవారం టైటిల్ అనౌన్స్‌మెంట్‌తో పాటు గ్లింప్స్‌ను విడుదల చేశారు. 19వ శతాబ్దం బ్రిటీష్ పాలనా కాలంలో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా ఈ పాన్ ఇండియా చిత్రాన్ని తెరకెక్కించారు. బ్రిటిష్ వారి అకృత్యాలు, మారణహోమానికి వ్యతిరేకంగా మాతృభూమి రక్షణ కోసం ముందుకొచ్చిన యోధుడు రణబాలిగా విజయ్ దేవరకొండ పవర్‌ఫుల్ పాత్రలో కనిపించారు. కథానాయిక రష్మిక మందన్నను జయమ్మ పాత్రలో పరిచయం చేశారు. ఓ బ్రిటిష్ అధికారిని గుర్రానికి కట్టి రైల్వే ట్రాక్‌పై రణబాలి ఈడ్చుకుంటూ వెళ్లే సన్నివేశం గ్లింప్స్‌లో హైలైట్‌గా నిలిచింది. విజువల్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: నీరవ్‌షా, సంగీతం: అజయ్-అతుల్, సమర్పణ: గుల్షన్ కుమార్, భూషణ్ కుమార్, టీ సిరీస్ ఫిల్మ్స్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, కథ, దర్శకత్వం: రాహుల్ సంకృత్యాన్.

## పక్కా విలేజ్ మాస్ అవతార్‌లో తిరువీర్.. ఓ సుకుమారి లుక్ వైరల్




2025లో ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చి మంది సక్సెస్ అందుకున్నాడు తిరువీర్. కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టిన తిరువీర్ భరత్ భూషణ్ డైరెక్షన్‌లో సినిమాను ప్రకటించాడని తెలిసిందే.

ఈ మూవీలో ఐశ్వర్యా రాజేశ్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఓ సుకుమారి టైటిల్‌తో వస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే ఐశ్వర్యా రాజేశ్ స్పిరిటెడ్ దామిని ఫస్ట్ లుక్ నెట్టింట వైరల్ అవుతుంది. తాజాగా తిరువీర్ పోషిస్తున్న లుక్?ను షేర్ చేశారు. ఇందులో యాదగిరి పాత్రలో నటిస్తున్నాడు తిరువీర్. కర్లీ హెయిర్‌తో లుంగీ, బనియన్ మెడలో టవాల్‌తో బ్రష్ వేసుకుని నడుచుకుంటూ వస్తున్న స్టిల్ న్యాచురల్‌గా కనిపిస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఈ మూవీని గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మహేశ్వర రెడ్డి మూలి నిర్మిస్తున్నారు. ఫన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రం నవంబర్ 19 నుంచి సెట్స్‌పైకి వెళ్లనుంది. ఈ చిత్రానికి భరత్ మాచిరాజు సంగీతం అందిస్తున్నాడు. రజాకార్, పొలిమేర సినిమాలకు పనిచేసిన సీహెచ్ కుశేందర్ సినిమాటోగ్రఫర్ కావడంతో సినిమాపై హైప్ పెరిగిపోతుంది. ఈ మూవీ తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఇప్పటిదాకా తెలుగు రాష్ట్రాలకే పరిమితమైన తిరువీర్ ఈ సినిమాతో ఇక సౌతిండియాలో మార్కెట్ పెంచుకోబోతున్నాడన్నమాట.

## కార్తీ ఖైదీ 2 ఆన్ ది వే.. లోకేశ్ కనగరాజ్ అఫీషియల్ అప్‌డేట్..!



కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ తన నెక్ట్స్ చిత్రాన్ని అల్లు అర్జున్‌తో చేస్తున్నట్టు ప్రకటించాడని తెలిసిందే. AA23గా ఈ చిత్రం రానుంది. కాగా మరోవైపు కార్తీ టైటిల్ రోల్ పోషించిన బ్లాక్ బస్టర్ ఖైదీ చిత్రానికి సీక్వెల్ ఖైదీ 2 అప్‌డేట్ ఇప్పటికే రావాల్సి ఉండగా.. ఈ మూవీ అటకెక్కినట్టేనంటూ ఊహాగానాలు తెరపైకి వచ్చాయి. మూవీ లవర్స్‌తోపాటు కార్తీ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఖైదీ 2 అఫీషియల్ అప్‌డేట్ వచ్చేసింది. డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ ఇటీవలే మీడియాతో చిట్ చాట్ సెషన్‌లో ఖైదీ 2 గురించి క్లారిటీ ఇచ్చేశాడు. AA23 తర్వాత చేయబోయే సినిమా ఇదేనని చెప్పాడు. కమల్ హాసన్, రజినీకాంత్‌తో సినిమా చేయాల్సి ఉండగా.. కథ విషయంలో తేడాలు రావడంతో వర్కవుట్ కాలేదు. అంతేకాదు అదే సమయంలో కార్తీ వేరే సినిమాకు కమిట్ మెంట్ ఇవ్వడంతో డేట్స్ కారణంగా ఖైదీ 2ను సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు సాధ్యం కాలేద న్నాడు. లోకేశ్ కనగరాజ్ అనుకున్న ప్లాన్ ప్రకారం అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే ఈ చిత్రం 2027లో సెట్స్‌పైకి వెళ్లనుందని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు సూర్యతో చేయబోయే స్టాండలోన్‌రోలెక్స్ సినిమా కూడా లోకేశ్ కనగరాజ్ లైనప్‌లో ఉంది.

# మంచు మనోజ్ నుంచి మరో పవర్ ఫుల్ ట్రాన్స్‌ఫర్మేషన్..

## 'డేవిడ్ రెడ్డి' ఫస్ట్ లుక్?తో హై వోల్టేజ్ హైప్




'భైరవం', 'మిరాయ్' లాంటి సక్సెస్‌లతో మళ్లీ ఫుల్ ఫామ్‌లోకి వచ్చిన మంచు మనోజ్.. ఇప్పుడు కెరీర్?లోనే అత్యంత ఇంటెన్స్ ప్రాజెక్ట్?తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. పీరియడ్ యాక్షన్ థ్రిల్లర్?గా తెరకెక్కుతున్న ఈ సినిమాకు 'డేవిడ్ రెడ్డి' అనే టైటిల్ ఖరారైంది. తాజాగా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ సినిమాపై ఒక్కసారిగా అంచనాలు పెంచేసింది. హనుమరెడ్డి యక్కంటి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మంచు మనోజ్ లుక్ పూర్తిగా షాక్ ఇచ్చేలా ఉంది. చేతిలో ఆయుధం, కళ్లలో ప్రతీకారం, ముఖంలో క్రూరత్వం... ఓ భారీ యాక్షన్ సీన్ బ్యాక్?డ్రాప్?లో కనిపించిన మనోజ్ ఫస్ట్ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ లుక్?ను షేర్ చేస్తూ మనోజ్ -- "ఇది నాలో ఇప్పటివరకూ బయటకు రాని ఒక వైపు. ఎలాంటి కరుణ లేని పాత్ర" అంటూ ఆసక్తికర క్యాప్షన్ ఇచ్చారు. 'డేవిడ్ రెడ్డి' కథ బ్రిటీష్ పాలన కాలంలో జరుగుతుంది. 1897 నుంచి 1922 మధ్య జరిగిన సంఘటనల ఆధారంగా ఈ కథను రూపొందించారు. హీరో పాత్ర ఫిక్షనల్ అయినప్పటికీ, సామాజిక అణచివేతలు, కుల వివక్ష, బ్రిటీష్ అణచివేతకు ఎదురొడ్డి నిలబడిన ఓ రెబల్ యోధుడి ప్రయాణమే ఈ సినిమా మూలకథ. స్వాతంత్ర్యం అడిగి కాదు.. పోరాడి తెచ్చుకోవాలి అనే సిద్ధాంతంతో ముందుకెళ్లే పాత్రగా మనోజ్ కనిపించనున్నారు. ఈ సినిమాలో మనోజ్ వాడే భారీ బైక్ 'వార్ డాగ్' ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. దాదాపు 700 కేజీల బరువు ఉన్న ఈ బైక్?తో పాటు, ఆయన చేతిలో ఉండే స్టిక్?ను 'డెత్ నోట్'గా వర్ణిస్తున్నారు. ఇవే డేవిడ్ రెడ్డి ప్రధాన ఆయుధాలు అని దర్శకుడు వెల్లడించారు. వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్ బ్యానర్?పై మోతుకూరి భరత్, నల్లగంగుళ వెంకట్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. హీరోయిన్?గా మరియా నటిస్తున్నారు. తెలుగు తో పాటు హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో సినిమాను రిలీజ్ చేయనున్నారు. చరిత్ర పుస్తకాల్లో కనిపించని కొన్ని దారుణ సంఘటనలు, వాటిని ఎదుర్కొనేందుకు ఒక వ్యక్తి ఎంత తీవ్రంగా పోరాడితే ఎలా ఉంటుందనే అంశాన్ని 'డేవిడ్ రెడ్డి' చూపించనుందని మనోజ్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఫస్ట్ లుక్?తోనే ఆ మాటలకు బలం చేకూరింది. మొత్తానికి... మంచు మనోజ్ కెరీర్?లోనే మోస్ట్ వైలెంట్, మోస్ట్ ఇంటెన్స్ పాత్రగా 'డేవిడ్ రెడ్డి' నిలవబోతోందన్నది ఫస్ట్ లుక్ చూస్తే స్పష్టంగా అర్థమవుతోంది.

# అవును నిజమేనన్న లోకేశ్ కనగరాజ్..

## విజయ్ జననాయగన్‌పై సూపర్ హైప్



కోలీవుడ్ స్టార్ యాక్టర్ దళపతి విజయ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న సినిమా జన నాయగన్ . కార్తీ (ఖాకీ) ఫేం హెచ్ వినోద్ దర్శకత్వం వహిస్తున్నఈ మూవీ తెలుగులో జన నాయకుడు టైటిల్‌తో వస్తోంది. ఈ మూవీ జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కావాల్సి ఉండగా.. సెన్సార్ బోర్డ్ సెన్సార్ సర్టిఫికెట్ ఇవ్వకపోవడంతో విజయ్ టీం మద్రాస్ హైకోర్టును ఆశ్రయించి ంది. ఈ నేపథ్యంలో జననాయగన్ ఎప్పుడు థియేటర్లలోకి వస్తుందా.. అంటూ తెగ చర్చించుకుంటున్నారు అభిమానులు, సినీ జనాలు. రిలీజ్ డేట్‌పై డైలామా కొనసాగుతుంటే ఆసక్తికర వార్త ఒకటి అభిమానులు, మూవీ లవర్స్‌లో జోష్? నింపుతోం ది. ఈ మూవీలో స్టార్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ కీలక పాత్రలో నటిస్తున్నాడని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై క్లారిటీ ఇచ్చేశాడు లోకేశ్ కనగరాజ్. జయ నాయగన్‌లో కామియో గురించి మాట్లాడుతూ.. అవును.. సినిమాలో నేను కామియో రోల్ చేశాను. ఒక రోజు వినోథ్ అన్న, విజయ్ అన్న నాకు కాల్? చేసి అడగడంతో ఒకే చెప్పాను. ప్రస్తుతానికి చెప్పగలిగింది ఇంతేనన్నాడు. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఇప్పటికే విడుదల చేసిన జననాయగన్ ఫస్ట్ లుక్, ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ మూవీకి అనిరుధ్ సంగీతం అందిస్తుండగా.. క?న్న?డ టాప్ బ్యాన?ర్ కేవీఎన్ ప్రొడ?క్ష?న్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ మూవీలో పూజా హెగ్డే హీరోయిన్?గా నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ కీ రోల్?లో కనిపించనున్నారు. మమితా బైజు, గౌతమ్ వాసుదేవ్ మీనన్, ప్రకాష్ రాజ్, నరైన్, ప్రియమణి ఇతర కీలక పాత్రల్లో నటించారు.

## మన శంకర వరప్రసాద్ గారు క్యూట్ జర్నీ .. వీడియో అదిరిపోయింది అం తే..



మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఫ్యామిలీ మాస్ ఎంటర్‌టైనర్ 'మన శంకర వర ప్రసాద్ గారు' బాక్సాఫీస్ వద్ద ఊహించని రీతిలో దూసుకుపోతోంది. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ సినిమా, విడుదలైన నాటి నుంచి ట్రేడ్ వర్గాల అంచనాల్ని తలకిందులు చేస్తూ రికార్డు కలెక్షన్లతో సంచలనం సృష్టిస్తోంది. ముఖ్యంగా కుటుంబ ప్రేక్షకులు సినిమాను విపరీతంగా ఆదరించడంతో థియేటర్లలో ఇప్పటికీ పండుగ వాతావరణం కనిపిస్తోంది. చిరంజీవిని చాలా కాలం తర్వాత పూర్తి స్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో చూడటం ప్రేక్షకులకు ప్రధాన ఆకర్షణగా మారింది. దర్శకుడు అనిల్ రావిపూడి తన ట్రేడ్?మార్క్ కామెడీ, మాస్ ఎలివేషన్స్, ఎమోషన్?ను బ్యాలెన్స్ చేస్తూ కథను నడిపిన తీరు సినిమాకు పెద్ద ప్లస్ అయ్యింది. చిరంజీవి వింటేజ్ కామెడీ టైమింగ్, పవర్?ఫుల్ డైలాగ్స్, ఎనర్జిటిక్ డాన్స్ స్టెప్పులు అభిమానులను మాత్రమే కాదు, కుటుంబ ప్రేక్షకులను కూడా థియేటర్లకు రప్పించాయి. నయనతార గ్లామర్?తో పాటు నటన సినిమాకు అదనపు బలంగా నిలిచింది. వెంకటేష్ గెస్ట్ అప్పియరెన్స్ ప్రేక్షకుల్లో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపింది. విడుదలైన వెంటనే వచ్చిన పాజిటివ్ టాక్ ఓపెనింగ్స్‌ను భారీగా పెంచడంలో కీలక పాత్ర పోషించింది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, సుమారు రూ.250 కోట్ల బడ్జెట్?తో తెరకెక్కిన ఈ సినిమా ప్రీ-రిలీజ్ బిజినెస్ పరంగా కూడా భారీ స్థాయిలోనే జరిగింది.తెలుగు రాష్ట్రాల థియేట్రికల్ హక్కులు: సుమారు రూ.105 కోట్లు, మొత్తం ఇండియా బిజినెస్: దాదాపు రూ.120 కోట్లు, ఓవర్సీస్ (ప్రత్యేకంగా నార్త్ అమెరికా): సుమారు రూ.20 కోట్లు. ఈ లెక్కల ప్రకారం వరల్డ్‌వైడ్ బ్రేక్‌ఈవెన్ రూ.140--150 కోట్ల మధ్యగా ఉండగా, సినిమా కేవలం ఆరు రోజుల్లోనే లాభాల బాట పట్టడం ట్రేడ్?కు పెద్ద షాక్‌గా మారింది. సినిమా మొదటి వారం నుంచే స్ట్రాంగ్ హోల్డ్ చూపించింది. సంక్రాంతి సెలవుల ప్రభావంతో పాటు వర్డ్ ఆఫ్ మౌత్ కలిసి కలెక్షన్లను భారీగా పెంచాయి. రెండో వారం వీక్?డేస్?లో స్వల్ప డ్రాప్ కనిపించినా, వీకెండ్?కు మళ్లీ ఊపు రావడం సినిమాకు ఉన్న ఫ్యామిలీ స్టామినాను స్పష్టంగా చూపించింది. 14 రోజుల్లోనే ఈ సినిమా వరల్డ్‌వైడ్‌గా రూ.269 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసినట్లు ట్రేడ్ అంచనాలు చెబుతున్నాయి. ఇందులో ఇండియా మార్కెట్?తో పాటు ఓవర్సీస్ నుంచీ భారీ వసూళు రావడం విశేషం. ఇప్పటికే మేకర్స్ రూ.350 కోట్ల మార్క్ దాటినట్లు అధికారికంగా ప్రకటించడం సినిమాకు మరింత హైప్ తీసుకొచ్చింది. 'మన శంకర వర ప్రసాద్ గారు' కేవలం ఒక హిట్ సినిమా మాత్రమే కాదు, మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచేలా కనిపిస్తోంది. అయితే ఈ సినిమాకి సంబంధించి మేకర్స్ ప్రత్యేక వీడియో విడుదల చేశారు. ఈ వీడియో అందరిని ఎంతగానో ఆకట్టుకుంటుంది.